క్రొత్త కోడలు

౧

శ్యామకు హఠాత్తుగా ఒక ఆలోచనతట్టింది' శెలవుపెట్టి జగన్నాథపురంవెళ్ళి సీతను ఒక్కమాటు చూసివస్తే - బాగానే వుంటుంది. ఇంతకూ పిలవకుండా వెళ్ళటం ఎలాగ? ఎంతవెడ్డా అల్లుడు. చూస్తూ చూస్తూ తనంతటతాను పిలవని పేరంటంగా వస్తే బావుంటుందా. తన్ని ఆహ్వానించడానికి సంసిద్ధంగా ఉండరేమో. తీరా వెళ్లినతర్వాత ఇప్పుడెందుకు వచ్చినట్లు? అని మామగారు చూస్తే తన శాంత చిన్నతనంగా వుంటుంది. ఒక్కప్రక్కన యినన్నీ గణించుకుంటూ కూర్చున్న శర్మకు-తన ప్రస్తే అవుసరరహితమైనట్లు మానమాత్రపడిన మామగారిమీద మామగారి నిరాదరణమీద యించుకంత కోపం వచ్చింది. తన కూతురికి పెండ్లిఅయిందనిపించేదాకా-కలుగుకు ఒంపులూ ఇంక స్త్రీరాశులు తెరిపిన బడ్డాడని అభినందించేదాకా-కాలేజిలో చదువుకుంటూన్న, తనతో-తన పరీక్షల్లో ఏమాత్రంనిమిత్తంలేకుండా 'పెండ్లికావాలి పెండ్లికావాలి', అని నిలవనియ్యకుండా తరిమి తనకుగల బాధ్యత వదిలించుకోడానికి చూశాడుకాని-అటువిమ్మట రెండేళ్లు పూర్తియేనరకూ ఒక్కమారన్నా అయినింటి అల్లుడ్ని తనవద్దకు పిలిపించుకోవటం అనే కర్తవ్యతో సంబంధించిన కార్యాన్ని తలపెట్టనే లేకపోయాడు.

మార్చిలో పరీక్షలనగా ఫిబ్రవరిలో పెండ్లయింది శర్మకు. ఈ శుభకార్యం ముగిశాక ఎన్నో పండుగలూ, దసరాలు, దీపావళులు, సంక్రాంతులు వరదాగా వచ్చాయి. ఫరదాగా వెళ్లిపోయాయి. ఏ ఒక్కపండుక్కు వాళ్లు పిలవలేదు. శర్మ వళ్ళలేదు. ఈమధ్యలో పరీక్షమూడుమరంతులు పూర్తయి ఒకవరంతుల్లోమిగిలిపోయింది. సమస్తాగా బ్యాంకులో చేరాడు. ఇంకెక్కడి బ్రతుకు? ఎక్కడి ఆనందం? ఇప్పుడు జగన్నాథపురం వెళ్లాలిఅంటే మేనేజర్ని శెలవడిగాలి-తిడుతూ దీవిస్తూ ఒక వేళ యిస్తారు. తీరా వెళ్లితే 'నీడికంత నిస్థలేదో పిలవకుండానే సిద్ధమయ్యాడు' అని అనుకుంటే అతని చిన్నమనస్సు ఎంత పరికుచిస్తుంది. ఇదంతా ఎవరికొక్కావాలి?

మొత్తానికి బయల్దేరాడుశర్మమెయిల్లో, ఇక్కడ పైలెక్కి ఎకాయెకి గుమ్మంలో దిగడానికి ఓ పిలా-పూడా. నిడదవోల్లో దిగితే ఆ ఆరుగంట్లవేళ బస్సు దొరికితే చలిలో వెధవ బొగ్గుకారులో యిమడ్చుకూర్చుంటే గంటలతరబడి, చేసినంత ప్రయాణం ప్రమ్ముల్లోచేస్తే-జగన్నాథపురం కాలవగట్టు సాష్టాంగపడుతుంది. నిజంగా యమయాతన పడాలి, ఒక సాయంత్రం భోజనం వుండదు-జట్టంతా రేగిపోయివుంటుంది. బట్టలన్నీ రోడ్డు దుమ్మెక్కిపోతాయి. ఈ అవతారాన్ని గుమ్మంలోంచి చూసి 'ఏజేనా మొగుడు-' అని చీదరించుకుంటే-తన పడ్డశ్రమంతా ఏంకావాలి? ఎవరికోసమైతే తన సిగ్గు లజ్జా చీదరించుకుని, శెలవులేనిచోట పుట్టించి రిక్షాలోంచి రైల్లోకి, రైల్లోంచి కారులోకి ఉక్కపిమూలాన్ని మినహాయిస్తే—కారులోంచి కాలిడకనూ యింత ప్రయాణం చేసివచ్చాడో అట్టిశర్మను, పై చెప్పిన విధంగా ఆ అమ్మాయి గమనిస్తే గమనించి వుంటే అతనెంత చిన్నబుచ్చుకుంటాడు?

నిజంగా యిల్లాజరగలేదు. నిడదవోల్లో దిగ్గానే కోరుకోపం వెతికాడు-తెల్లవారితేగాని బయల్దేరదట. చలిలో అట్లారాత్రల్లా స్టేషన్లో వుండటానికి అతనికి మనస్కరించలేదు. ఈరాత్రే ఏదోవిధంగా గమ్యస్థానాన్ని చేరుకోవాలి. వెంటనే ఒక ఆలోచన తట్టింది. పాలకొల్లు రైల్లో వెళ్ళితే-అక్కడ్నుంచి తేలిగ్గా జగన్నాథపురం వెళ్ళవచ్చు. మూలనుకూర్చుతూ రైలు రాత్రి పన్నెండుగంటలకు ముందుగా పాలకొల్లుచేరింది.

"వెధవరైలు-ఏడుస్తూ అల్లానే యింకా నేపు మెల్లిగా తగలడక-ఏం కొంప మునిగిందని అప్పుడే అఘోరించింది" అనుకున్నాడు తోసుకుతూ శర్మ, గట్టిగా ఏదో అరిచిన చప్పుడయింది. ఉలిక్కిపడ్డాడు. మెలుకువొచ్చింది. తనిప్పుడు గోతుల్లో గొంపుల్లో పడుతూ లేస్తూ నడుస్తున్నాడు. వూరుకూడా కొత్త. అతనికి లీలగా గుర్తుంది. కొంతదూరంవడితే సరసాపురం కాలవవరకు తన-కాలవవానుకని రోడ్డు. అట్టే దూరంలేదు-ఇదేం చెన్నపట్టనూ దారితప్పిపోవటానికి? మళ్ళీ ఏదో పెద్ద కేక-అరుపూ-జానివెంట సంగీతం వినిపించాయి. 'దెయ్యాలు' కావుగదా భయంతో గబగబా నడిచాడు ముందుకి. "ఏం బాబూ-బండికట్టమంటారా?" ఎవరో అడిగారు. "అక్కర్లేదుకానీ- ఈ చప్పుడెక్కడ్నుంచో నీకు తెలిస్తేచెప్పు" అన్నాడు.

"చినీమా-బాబు రెండో ఆట-పోయి వస్తారా?" శర్మకు భయం పటాపంచలయింది. ఓస్ యింతేనా! అని నవ్వుకున్నాడు తన అపోహకి.

తడికల సినీమాకూడా పూర్తిగాచూసి తెల తెలవారుతూందనగా అత్తవారియింటి గడపతొక్కాడు. గోనవోల్లాసంతో, మూరు మీంచి నుంచుబొట్లు బరువెక్కగా ఒకటి వెనకనుంచి మరొకటి త్రోసుకుని మరీ ముందుకువస్తున్నాయి. పరిగ్గా ఆదే సమయంలో రంగవల్లులు దిద్దుతోంది సీత. వచ్చీ రావటంలోనే కన్యాదర్శనం - మంచిదే అనుకున్నాడు. కువలయాక్షి ఒక్క ఉదుటన ఇంట్లోకి లంఘించి ఫలానా వ్యక్తి వచ్చాడని చెప్పేసింది. ఈశ్వరుడు కార్తవాడ వాడకు విధివిధికి ఉత్తరక్షణంలో ప్రాకింది. వియ్యావలసిన కుశలప్రశ్నలన్నీ వేసినతరువాత అత్తగారుపిండివంటల్లోకివెళ్లిపోయింది మామగారు కూట్లాడిస్తున్నారు మర్యాద కోసం-"పోనీ! ఒక ఉత్తరం వ్రాయలేక పోయావా? ఇప్పుడైతే మించిపోయిందేం లేదుగాని..." అని దీర్ఘంతీస్తూ "మూర్ఖ రొస్తావా ఏమిటో" శ్నాడు. నిజానికి శర్మకు నిద్రవస్తోంది. తనేమో ప్రయాణపు బడలికవల్ల నలిగిపోయివున్నా డాయె-ఇప్పుడు మామగారి మర్యాదకోసం రెండు మైళ్ళు నడుస్తూ నడవటమా-అబ్బే నేను రాలేను అనటమా-ఈమధ్యలో అత్తగారి పురాణం సుబ్రహ్మణ్య శర్మ

లేదో పనిమీద అక్కడకువచ్చి మామగారి ఆజ్ఞానానికి నుండివదుకూ "వాల్లెండి మీ వెజ్జో. మీ కొక్కరూపెళ్లి ఆ బస్సేవో చూసుకురాకూడదూ. ఇప్పుడనగా వస్తే వెంటబెట్టుకు తీసుకుపోతారూ - నిద్ర కూడా లేనట్టురద్దిపాపం అతనికి."

ఇక్కడ యీ ప్రపంచంలో తన కష్టసుఖాల్ని గుర్తించే వారున్నారు కదా అని తెలుసుకుని తృప్తిపడ్డాడు. "అది కాదే-కాఫీ అదీ ఐన తర్వాతే నేను రమ్మంట" అని వచ్చచెప్పాడు. అత్తగారి సంజాయిషీతో తృప్తిపడలే. పై పెచ్చు "ఇదిగో చూడండి అతనీవాల్టికి ఎక్కడికీ రాడు. మీరు వెళ్లిరండి. ఇదుగో వచ్చేటప్పుడు వక్కపొడి, లవంగపు సబ్బు, తలనూని సీసా మర్చిపోకండి." అని హుకుంజారీ చేసిన తరువాత ఆయన నిష్క్రమించాడు. అంతే యిట్లోనూ శర్మ ఒక్కడై పోయాడు. ఇంక చేసేది లేక పెండికట్లు, దూలాలు, అటక, అటకమీద కొబ్బరికాయల కేసిచూస్తో కూర్చున్నాడు. నిజానికట్లా దిక్కులు చూస్తూ కూర్చోటం-జోగటం-కళ్లు మూస్తూ తెరుస్తూ కాలయాపన చెయ్యటం పెద్ద మనిషి తరవాతకాదు. శర్మకంత ముంగిలా కూర్చోవలసిన అవసరంకూడా ఏమంత లేదు. ఎందువల్లనంటే తన ఒక్కమారు పిలిస్తే బహుశా సీతవచ్చి కూర్చుని ఆకబురు యీకబురు చెబుతూ-కాలక్షేపం కలిగించవచ్చు ఎందువల్లనంటే అంత మాత్రం చనువు తీసుకుందుకు వీలు లేకపోతే యింక ఎందుకు వచ్చిన మేనరికం. అది. ఈమాత్ర పుటాలోచన జొరబడ్డానికైనా వీలులేని పరిస్థితుల్లో వున్నాడు శర్మ. అసలతని మెదడు పనిచెయ్యటం మానేసింది. జాగ్రదవస్థలోనికి వచ్చినప్పుడు మాత్రం పడక కుర్చీలోంచి-వ్రాలి ఒకప్రక్కకు పడివున్న తలను ఎత్తి-భారంగా మూసుకుని తెరవటానికి వీల్లేనట్లున్న నేత్రద్వయాన్ని విప్పి-ఎదురుకుండా కిటికీలోకి చూసేవాడు. ఆకిటికీ వంటయింటి ద్వార బంధానికి ఎదురుగా వుండటంవలన లోపల ఎవరెవరున్నది-ఏఏ కార్య కలాపాలు జరుగుతున్నది యిట్టే గమనించవచ్చును. కొంతసేపటికి ఊరికే అకిటికీలోంచిపొగ శర్మ కూర్చున్నచోటికి పనిగట్టుకు రావటాన్ని గమనించిన ఒక దివ్యహస్తం-కిటికీ తలుపుల్ని కాస్తా చట్టున మూసేసింది. ఇప్పుడైనా శర్మలేచి ఆ దివ్యహస్తాన్ని 'తువ్వాలూ సబ్బుబిళ్ల' యిమ్మని అడగవచ్చా అదేంలేదు. పేరంటాలికి మల్లే వాలుకుర్చీలో ఒదిగి కూర్చున్నాడు. అత్తగా రితన్ని సమీక్షించి ఇక్కడకాదు, లోపలికిరా నాయనా-పలహారం చేద్దుగాని, అంది. "అబ్బే నాకలాంటి అలవాటు లేదు. కాఫీమాత్రం పంపేస్తేసరి" అని ముక్తా యించాడు. "అదేవిటి-అల్లాఅంటే వీల్లేదు. ఇక్కడ మేం చెప్పినట్లు నడుచుకోవలసిందే. దాని కొక్కడా పంక్తిలో వేళాను. నువ్వు రామరి" అని తతిమ్మా భారాన్నంతా యీ ఒక్క వ్యక్తిమీద మోపటంవలన ఇంక విధిలేక తనకు ఎల్లానూ అవసరం అనితోచినప్పటికి, అత్తగారి ఆత్మ సంతృప్తార్థం లేచి గదిలో పీటమీదకు చేరుకున్నాడు.

పిచ్చిశర్మ యిక్కడో పొరపాటు చేశాడు. తనయెంగిలి, ముందరాపిల్ల తన్న తరువాత తనామె ఎంగిలి తినాలి-పరధ్యానంగా తలవంచుకుని అటూయిటూమాస్తూ అపిల్ల అరిచేతులో పెట్టుకుని ముక్క విరిచి తిందా మనుకుంటున్న క్షణంలో-అది కాస్తాచేస్తో తీసుకుని నోట్లో వేసుకున్నాడు. దాంతో ఆ తెలివిగలపిల్ల ఘక్కుమని నవ్వింది-ఎందుకో తెలియక స్వప్నావస్థలోంచి క్రిందకువచ్చి ఆపిల్ల చమత్కారమైన కంటి రెప్పలకేసి చూశాడు. 'దానిచేతిలో ముక్కెలాకొక్కావాలా-నీకు కావలిస్తే నేను వెయ్యనూ!" అని అత్తగారు నున్నితంగా పరిహాసం చేసింది.

౨

సీత కొంచం చురుకైనది, తెలివైనది, కావటంవల్ల-నిదానంగా శర్మ శీలాన్ని అవగాహన చేసుకోటానికి యత్నంచేసింది ఇందాకాకే హాస్య ప్రియుత్వానికి అల్లా నవ్వేసింది కాని, యిప్పుడు పదిలంగా ఆలోచించటంవల్ల 'కొంపదీసి అతనికి కోపం రాలేదుగదా' అనిపించింది. శర్మ అంత పరధ్యానంగా ఎందుకు వుంటాడు. తనప్రక్కన వున్నప్పుడు కూడా అంత స్వప్నావస్థలో ఎందుకు వుండాలి? అప్పుడేవచ్చి చాలానేపే అయింది కదా ఇంట్లో తను ఒక్కరితప్ప యింకోపిల్ల లెవ్వరూ లేరుగదా కాలక్షేపానికి తన్నెందుకు పలకరించకూడదు? తనంతట తానే వెళ్లి ఎదురుగుండా నిల్చంటే- ఏంతప్పా, 'ఛీ' దీనికెంత నిస్థలేదో 'అని అనుకుంటే, అమ్మయ్యో! అట్లా చెయ్యటానికూడా, మనస్కరించింది కాదు సీతకు యదార్థం గ్రహించే నేర్పువుంది. మొదట్లో అతన్ని చూసి-యిదంతా ప్రయాణపు బడలికవల్ల నేమో అనుకుంది కాని కొంతసేపటికి 'స్వప్నావస్థ' అతని కది సహజమైనదని మతి లేనివాడిలా కనుపించినప్పటికి తెలివి తేటల్లో ఏమాత్రం లోటులేదని గ్రహించుకుంది.

'ఈ మారుభోజనాలదగ్గిర తను ఎంత సన్నిహితత్వాన్ని కనబర్చవలసి వుందో అతనిపట్ల అంత సన్నిహితాన్ని కనబర్చలేకపోయింది. ఇందాకంటే ఘక్కుమని నవ్వేసింది కాని, యిప్పుడల్లా చెయ్యటానికి ధైర్యంకూడా లేదు. ఎందువల్లనంటే అజ్ఞానంలో వున్నంతసేపూ నన్ను మించినవాళ్లులేరని అనుకునేవ్యక్తి విజ్ఞానికావటంతో 'నేనెంత వెనుకబడివున్నాను' అని కృంగిపోతాడు. సీతకు శర్మను నిర్వచించటం అసాధ్యమైపోయింది. కోపిష్ఠికాదు-ఆనాకారికాదు, అందగాడు కాదు అమాయకుడు కాడు అన్నీ తెలియనివాడు కాడు. విచిత్రమైన మనిషి. ఈమారు ఎందుకలా ఎప్పుడూ పరధ్యానగా వుంటారు? అని అడుగుదా మనుకుంది.

శర్మ భోజనంచేసి మావగా రంతకు ముందే తెచ్చివుంచిన, పక్కపోడినముల్తా పత్రికలో నాలుగ్గాగితాలు వెనక్కి ముందుకో త్రిప్పాడు. ఎందువల్లనంటే అల్లా చదువుతూ చదువుతూ నిద్రపోయాడంటే వచ్చే కీర్తికన్నా భోంచెయ్యగానే పడుకున్నాడంటే యీ రెండవదానిలో కొంచం మోటుతనంవుంది'

అవకీర్తి సృజించే మాటలున్నాయి. ఈ మధ్యలో కిటికీ తలుపుల మళ్ళీ తెరుచుకున్నాయి-పాట్టి తెరిచినకళ్లు నిస్పృహతో మూసుకున్నాయి. ఇందాక స్వప్నావస్థ యిప్పుడు నిద్ర. యీమనిషి ఎందుకు వచ్చినట్లు? అని ఆ అమ్మాయి అంతరంగంలో పెద్ద కెలటం ఉత్పత్తిగా వీచింది' "ఇంకోగంటకు లేస్తాడు మంచినీళ్లుకావాలి అంటూజేమో,అప్పుడు అమ్మనన్నే యిచ్చిఎరమ్మంటుంది. ఇదీ ఒకందుకు మంచికే-కాస్త నిదానించి మొగరవంకన్నా చూడవచ్చు" అనుకుంది

అట్లాగే శర్మగంట కన్నాముందే లేచి కూర్చున్నాడుగాని, మంచినీళ్లు కావాలని ఏమాత్రం అళుకికి సంజ్ఞకూడా చెయ్యలేదు. నిద్రపోకముందు గుండెలమీదాగ్రహరుచుకున్న పవిత్రకను విప్పి మళ్ళీపుటలు తిరగేస్తున్నాడు. కిటికీ దగ్గర కనిపెట్టుకూర్చున్న నీరజాక్షికి విసుగూ కోపముకూడా ముప్పిరిగొన్నాయి. మొహంలో పొన్న శుభ్రంగా దినిపిస్తోంది. అమ్మ మధ్యాహ్నార ఫలహారాలయత్నంలో మునిగిపోయి వుంది. తిన్నగా ఎవరితోనో పేచీకివచ్చే భంగిమలో శర్మ కెదురుగా నిలబడి-

"మంచినీళ్లు కావాలా?" అంది. అతనికి వినిపించినట్టు లేదు, మళ్ళీ అడగటానికి యిష్టంలేదు. వెనక్కు తిరిగి వెళ్ళిపోతూన్న సమయంలో అతను పుస్తకం కొసనించిచూసి- 'ఎవరది?' అని మాత్రం అనగలిగాడు.

"నేను...మీకు మంచినీళ్లు కావాలా? శర్మ యీమారు చురుగ్గా ముందుకుచూసి ఒక్క దృష్టిలో సీత నా పాదమస్తకం పరిశీలించాడు. ఒక్క నవ్వునవ్వి.

"వచ్చింది మంచినీళ్లడగ టానికా-యివ్వటానికా".

"లేదు. ఎదురుగుండా ఎవ్వరూ లేకపోవటం మూలాన అడగటానికి మొహమాటంపడి పూరుకున్నారేమో అని".

"మంచినీళ్ల కొక్కడా మొహమాట పడేటంత-అళుకికి నిన్న చూడాలికొక్కడా మొహమాట పడేటంత తక్కువ జాతి అల్లుడ్నుకుకున్నావా?"

ఈ మనిషిలో ఏమీలేదుగానీ మాటల్లో మాత్రం చమత్కారత ఉట్టిపడుతూ వుంటుంది. ఆ పిల్ల వొళ్లెలాటు కొపమొనికడ్డుపెట్టుకు నవ్వాలని చూసింది కాని,-అసలే అది పొట్టి చెంగుకావటం మూలాన ఆ పని విరమించుకుని నవ్వకుండా వుండాలనుకుని వుండడ. లేక నవ్వేసింది.

"ఇంతకూ మంచినీళ్లు తెచ్చేదా—" కేవలం నోటిలోనే కాకుండా - కళ్లతో గూడా మాట్లాడుతోంది-"ఊం" అన్నాడు. అన్నాడేగాని ఆ అమ్మాయి ఎదురుగుండా యింకాస్సేపు చూస్తో తనకేసి సుంచుంటే బావుండనుకున్నాడు. "వెధవ మంచినీళ్లు తాగేస్తే యిట్టే విరిగిపోతాయి. తాళ్కుండానే మాట్లాడించాలి" అనుకుంటూ మంచినీళ్లగ్లాసుతో చెయ్యి తన సమీపానికిరాగానే "కూర్చోయిట్లా. నీతో పనుంది." అంటూ చేతిలోని పుస్తకాన్ని నిర్దాక్షిణ్యంగా విసిరేశాడు ఆపిల్ల ముఖం వెంటనే వికసించింది.

బదిమాసేని ఏరచేస్తున్నాన్ యుంట్లో—

"అమ్మకు సాయం"

"అమ్మకు సాయమా ఆధార్టీ ఆ నువ్వు చేసేది" ఇదేం వినిపించుకోనట్టు—

"ఎన్నాళ్లు శెలవుపెట్టారు?"

"ఎల్లుండి వెళ్లిపోతానులే"

"ధా! అంతకాదు. తెలుసుకుంటామని—"

"అంతేనా—యుంకా ఏమో అనుకున్నా."

"మీరన్నీ అట్లానే అనుకుంటారు. అసలింతకీ పనవచ్చి వచ్చినట్లుంది అవు హా—" శర్మ అడ్డగా తలకాయ వూపేశాడు. కొందరు తను అపస్మృతిని సూచించటానికి చేతులు, కాళ్లూ, నోరు, తలకాయ అన్నీ ఉపయోగిస్తారు. అంటే మనస్సులో అనుకున్న భావం బహిరీకుల్లో వ్యక్త పరుస్తారు. ఇది ఎదటివారికి విసయాన్ని బోధపర్చటంకోసం పడేయాతన. దీంట్లో శర్మ ఏదో ఒకటి చేస్తాడు కాని అన్నీ చెయ్యడు అన్ని రకాలుగానూ తనలోని భావాన్ని వ్యక్తం చెయ్యగలడు. ప్రస్తుతం తలకాయ మాత్రం అడ్డంగా వూపాడు.

అసలిక్కడ కథచుట్టగా నడవటానికి వాంఛాలు ప్రోత్సాహకరంగా లేవు. రచయితకు నిందించి ప్రయోజనం లేదు. ఎందువలనంటే ఇంతవరకూ నాయికకు మనస్సులోని కిన్క పరిపూర్ణ కాలేదు. తనంటే యింత నిర్లక్ష్యంచేసేనికి-అనుకుంది. మళ్ళీ అతనివ్వడేలా స్వప్నావస్థలో వుంటాడాయె-ఆయన్నగురుని ఏం ప్రయోజనం అని అదే అభిప్రాయాన్ని కొద్దిగా మార్చుకుంది. ఇప్పుడింతే వుల్లాసంగా మాట్లాడుకూన్నందుకు మనస్సులో ఆనందం ఎగిరి చెంగుమని తట్టింది హృదయాన్ని. కొంచెం చనువు తీసుకుని - ఇక మరెవ్వరికీ వినపడని స్థాయిలో—'ఎప్పుడూ ఎందుకంత పరధ్యానంగా వుంటారు?" శర్మ నవ్వి 'ఎందుకు నీకంత అనుమానం-నాకేం పిచ్చి ఎత్తదులే-" "అదికాదు. మీరేవో కథలూ అవ్వీ రాస్తారుగదూ" అతను వవ్వాడు. "నువ్వు చదివావా ఏదన్నా—" తలకాయ పైకెత్తి గిరజాలు చుట్టుకుపోయిన అతను జుట్టులోని పెంకెతనాన్ని పరికిలిస్తూ "ఊ" అంది. ఈ చిన్నపదిత తన మనస్సులోని ఉద్దేశాన్ని రచయిత పరాయి వాడైతే సుండ బ్రద్దలుకొట్టి చెప్పేసేది కాని ధర్తకావటంవలన నిగ్గుపడి పూరుకుంది. 'ఏమిటి సంగతి—' అన్నాడు. భయపడుతూ "నాకం అర్థంకావు అందులోవి. పైగా అంతా వర్ణనే-' అని దొంగతనంగా అతని మనస్సులోకి చూసింది, 'నిజంగా అంతే-మా రమాదేవి మొగుడు రామకృష్ణారావుకూడా యిల్లాగే అన్నాడు. వర్ణనేగాని విసుగ్గా కథ నడపరు. నేర్చుకోవాలోయ్ నువ్వింకానూ.' అన్నాడు. నువ్వూ పరిగ్గా అదే విషయం కదిపావు. "సీతకట్లాంటి చర్చలంటే నిజంగా విసుగే-

'ఉన్నదిమేనమామగారింటోవాయె - పమయంభోజనం చేసిన తర్వాత ఎదురుగుండా కూర్చున్నది పదమాశేళ్ళ చిన్నది. శాసేమో కవిగూడానూ.'అన్ని యిట్లా కలిసివచ్చినప్పుడు దిక్కులు చూస్తూ రసహీనంగా శర్మ సంచరించటంచూస్తే ఒకప్పుడు తనే తన్నీ యచరిత్ర వ్రాసుకునేటంతగొప్ప వాడయితే యీఘట్టం ఎంత అపమర్థతో కూడివున్నది అప్పటికి శర్మ గ్రహించగలడు. అప్పటికూడా గ్రహించకపోతే-శర్మజీవితమే కాదు శర్మవ్యుత్పత్తించిన సాహిత్యమంతా కూడా నిరర్థకమే అనవలసివస్తుంది.

అట్లానే ఒకరోజు రాలిపోయింది. అప్పుడప్పుడు మావగారు పిలకరిస్తూ వుంటాడు పనిగట్టుకుని. ఇచ్చే సమాధానలేవీ ఏమంత తృప్తికరంగా వుండవు. గంటసేపు మొత్తుకుంటే ఆయన 'ఏమిటి యిందాక మీరన్నది?' అనే ఒక్కమాటతో సంభాషణను నీరస పరుస్తాడు. అత్తగారికి తనంటేనే కొంచెం జంకు. స్త్రీ రామాలుగారి బడికిల్లలు కూర్చుని గుమ్మంలోంచి తొంగిచూసి— 'మేస్టారి అల్లుడిని' - కొందరు, సీతమొగుడొచ్చాడని కొందరు అనుకుని బాదించారు.

(సశేషం)

కాశ్మీర్ మృతవీరులకు 'మహావీరచక్ర' బహూకృతి

కాశ్మీర్ రణక్షేత్రంలో వీర మరణాన్ని పొందిన ఈ భారతవీరులకు రిపబ్లిక్ అవతరణోత్సవ సమయంలో మహావీర చక్ర బహూకృతినిచేసి, భారతప్రభుత్వం ఈ మృతవీరులను గౌరవించింది.

లెఫ్టినెంట్ కర్నల్ దివాన్ రంజిత్ రాయ్



బ్రిగేడియర్ ఉస్మాన్

మేజర్ సోమనాథ్ శర్మ

కాలిఫోర్నియా నారింజ నిమ్మతోటలు



దక్షిణ ఇండియాలో సోల్ ఏజెంట్లు
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
మద్రాసు.